## మున్సిపాలిటి ప్రకటనపై హర్షం

హత్నూర, నవంబర్ 16 : హత్నూర మండలం కాసాల-దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలను కలుపుతూ మున్సిపాలిటి ఏర్పాటుకు కృషి చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగా స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కాసాల-దౌల్తాబాద్ మున్సిపాలిటి చేయాలన్న ప్రతిపాదనను సీఎం కేసీఆర్ ముందుంచారు. దీంతో సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల అభీష్టం మేరకు కాసాల-దౌల్తాబాద్ మున్సిపాలిటి చేయడానికి కృషి చేయనున్నట్లు ప్రకటించడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## జర్నలిస్టులకు ఎమ్మెల్యే సన్మానం

నారాయణఖేడ్, నవంబర్ 16: జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టుల వృత్తి ఎంతో గొప్పదని కొనియాడారు. తప్పులు చేసే వారు ఎంతటి వారైనా సరే వాటిని వెలికి తీయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని, అదే సందర్భంలో ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులకు అన్ని విధాలా అండగా ఉంటానమని భరోసా ఇచ్చారు.



జర్నలిస్టులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## దళారులను నమ్మి మోసపోవద్దు

పుల్కల్,నవంబర్ 16 : దళారులను నమ్మి మోసపోవద్దని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న కోదండరామ స్పిన్నింగ్ మిల్‌లో సీసీఐ కింద పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్‌తో కలిసి ప్రారంభించారు. కష్టపడి పండించిన పంటను రైతులు గిట్టుబాటు ధరకే విక్రయించుకోవాలన్నారు. ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలని కోరారు. ప్రభుత్వం 2023-24సంవత్సరానికి గాను పత్తి పంటకు క్వింటాలకు కనీస మద్దతు ధర రూ. 7020లను ప్రకటించిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.



కోదండరామ స్పిన్నింగ్ మిల్‌లో సీసీఐ కింద పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

## రెచ్చగొట్టేలా వాఖ్యలు చేస్తే కేసులే

పుల్కల్, నవంబర్ 16 : సోషల్ మీడియాలో ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా, రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామని పుల్కల్ ఎస్ఐ చల్లా రాజశేఖర్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాట్సాప్ స్టేటస్, ఫేస్‌బుక్‌లో వివిధ పార్టీలకు చెందిన నాయకులపై ఇబ్బందికరమైనా వీడియోలు పోస్టులు చేసిన గ్రూప్ అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఎలక్షన్ పూర్తయ్యే వరకు యువత కూడా సహకరించాలన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులను 192మందిని తహసిల్దార్ ముందర బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎలక్షన్ పూర్తయ్యే వరకు వీరు ఎలాంటి వివాధాల్లో తల దూర్చిన మని మైండ్ కింద లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు జరిమానా విధించడం, లేదా జరిమానా కట్టని పరిస్థితిలో 3నెలల జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు.



రాయికోడ్‌లో : కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



కల్హేర్ : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



కంగ్టి : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డిలకు గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

# నమ్మితే మోసపోతాం

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- రాయికోడ్‌లో బ్రహ్మరథం పట్టిన జనం
- కాంగ్రెస్ అభ్యర్థి వస్తే మళ్లీ గ్రామాల్లో కొట్లాటలే
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మహారెడ్డి భూపాల్‌రెడ్డి



రాయికోడ్ : బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రాయికోడ్, నవంబర్ 16 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని మొర్గాగా, మా మిడిపల్లి, ఇందూర్, కర్చల్, నాగన్‌పల్లి, రాయిపల్లి(సి), కోడూర్, హస్నాబాద్, ఔరంగనగర్, ఎన్కపల్లి, సింగితం గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సమావేశంలో ఎంపీపీ మమతాఅశోక్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్నపాటిల్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్‌పాటిల్, ఆత్మకమిటీ చైర్మన్ విఠల్, బీఆర్ఎస్ అధ్యక్షుడు, కార్యదర్శి బస్వరాజుపాటిల్, శంకర్, వరం వైస్‌చైర్మన్ తుకారంకురుమ, జిల్లా మైనార్టీ నాయకుడు మహ్మద్‌సుల్తాన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌కు తిరుగు లేదు...**

కంగ్టి, నవంబర్ 16: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి తిరుగు లేదని, నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించనుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కంగ్టి మండలంలోని గాజుల్‌పాడ్, సుక్కల్‌తీర్థ్, రాజారాం తండాల్లో సోదరుడు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయ్‌పాల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

**కార్యకర్తలకు అండగా నిలుస్తాం**

మా తండ్రి వెంకట్‌రెడ్డి కుటుంబానికి ఇప్పటివరకు అండగా ఉన్న ప్రతికార్యకర్తకు అండగా నిలుస్తామని మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు మళ్లీ గ్రామాలకు వస్తున్నారని వారిని నమ్మొద్దన్నారు. గాజుల్‌పాడ్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను భారీ గజమాలతో సత్కరించారు. స్థానిక మహాదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

**ఎమ్మెల్యే సతీమణి ఇంటింటి ప్రచారం**

చౌటకూర్, నవంబరు 16: మండల కేంద్రమైన చౌటకూర్‌తో పాటు సరాఫ్‌పల్లి, తాడ్దానిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ సతీమణి చంటి పద్మావతి గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

**అభివృద్ధిని చూసి ఆదరించండి**

నారాయణఖేడ్, నవంబర్ 16: కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేండ్లు నారాయణఖేడ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తనను ఆదరించాలని నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండలం బాణాపూర్, జగన్నాథ్‌పూర్, జుజాల్‌పూర్, పిప్రి గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు.



చౌటకూర్ : ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి చంటి పద్మావతి



సిర్గాపూర్ : సంగం గ్రామంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు




నారాయణఖేడ్ : కాంగ్రెస్ కార్యకర్తలకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జయశ్రీరెడ్డి



పుల్కల్ : ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న రాహుల్‌కిరణ్



నారాయణఖేడ్ : బాణాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి



అందోల్ : జోగిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు